# రాజీ

‘‘సీతా సీత’’

ఇంకెక్కడి సీత! అప్పటికే నిలువుటద్దం ముందు నుంచుని, అటువొంగి శ్రీదేవిలా వున్నానా, ఇటు తిరిగి ప్రియమణిలా వున్నానా. ఈపక్కన కాస్త సన్నగా వుండుంటే అచ్చు ఇలియానాలాగా కనిపించే దాన్ని కాదూ అని తనలో తను అనుకుంటూ సౌందర్య పోషణలో మునిగిపోయింది సీతా మహాలక్ష్మి.

అలాగని సీతను తక్కువ అంచనా వెయ్యకండి.

ప్రైవేట్ కాలేజ్‌లో డొనేషన్ కట్టి బీటెక్ అయిందనిపించాక వాళ్ళ నాన్న పెళ్ళిసంబంధాల వేట ఆరంభించాడు.

పిల్లలు పెద్ద తెలివిమంతులు కాదనితెలిసే ముందు గానే జాగ్రత్తపడ్డాడా పెద్దమనిషి.

ఎలాగో ఊహించగలరా... కాలేజీకి కట్టవలసిన డబ్బు హాస్టల్ ఫీజులు తడిసి మొత్తం ఎన్ని అప్పులు చేసినా తీర్చే దారేదీ?

అలాగని జీతంరాళ్ళలో ఇవన్నీ భరించడం నరమానవుడికి సాధ్యమయ్యే విషయమేనా? అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను బాగా వంట పట్టించుకుని జీర్ణించుకుని మరీ అమ్యామ్యా అందించే ఉద్యోగం కళ్ళకద్దుకుని ఇంటికి దూరమైనా సరిపెట్టుకుని మరీ సంపాదించాడు...

ఒక్కరికి కాదు నలుగురాడపిల్లలకీ పెళ్ళి పేరంటాలకూ వారి మొగుళ్ళకు ఉద్యోగాలిప్పించుకుందుకు ఆ పైన అన్ని విధాల పెట్టిపోతలకు సరిపడా మరీ...టీవీ ఛానెళ్ళలో పెద్ద పెద్ద స్క్రోలింగ్‌లు ఇస్తుంటారు. అవినీతిపరుల గురించి సమాచారం ఈ క్రింది నంబర్లకు తెలియజెయ్యండంటూ.

నిజానికి ఎక్కడ ఎవరు ఎంత సంపాదిస్తున్నారో ప్రభుత్వానికి తెలీదా... లక్షలు లక్షలు డొనేషన్లు కట్టి బాహాటంగా తులాలకొద్దీ బంగారాలూ ఇళ్ళూ వాకిళ్ళూ కట్నకానుకలుగా ఇచ్చే ఉద్యోగస్తుల ఇళ్ళలో నిధులేవన్నా దొరికాయనా అందరూ చెవుల్లో పువ్వులు పెట్టుకుని గుడ్లప్పగించి చూసేది? ఇంటి దొంగలను పట్టుకోలేక ఈ బాహాటపు ప్రకటనలు?

ఆపైన దిన దిన గండంలా ఎప్పుడు ఎవరొచ్చి రైడింగ్ అంటారోనని భయంతో నిద్రపట్టక బీపీ పెరిగి సతమతమవుతున్నా ఉద్యోగం అవసరం లేకున్నా మానేస్తే రేప్పొద్దున సంబంధానికి ఎవరొచ్చినా మామగారింకా ఉద్యోగంలో వుంటే ఏవో మర్యాదలు చేస్తాడనీ, లేకపోతే తనకేదో కరవడిపోతుందనే బెంగపడిపోయే పెళ్ళికొడుకులను చూసాక అందరి పెళ్ళిళ్ళు అయితే గాని ఉద్యోగ విరమణ చెయ్యదలచుకోలేదు.

ఆ పరంపరలోనే పెద్దకూతురు సీతకు పెళ్ళిసంబంధాలు వెతుకుతున్నాడు.

“సీతా సీతా” తల్లి మళ్ళీ పిలిచింది. కాదు కొంప కూలేలా అరిచింది.

“అబ్బ! ఏం కొంపలు మునిగిపోతున్నాయని అలా అరుస్తున్నావు? కాస్త నెమ్మదిగా పిలవవచ్చుగా?” రుసరుసలాడుతూ వచ్చింది సీత.

“ఎంతసేపూ ఆ అద్దం ముందు కూర్చోకపోతే పూజకు వేళవుతోంది... కాస్త అక్కడికి కావలసినవి సిద్ధం చెయ్యొచ్చుగా?”

సీత తల్లి శంకరికి భక్తి పిచ్చి. మొగుడు న్యాయాన్యాయాలు వదిలేసి జనబాహుళ్యాన్ని పీడించి డబ్బు సంపాదించినా తన పూజలకు మెచ్చి బాబాగారే అపారమైన ఆస్తిని ఇస్తున్నారని ఆమె నమ్మిక.

అందుకే ఆ బాబాను మంచి చేసుకుందుకు గురు

వారాలు పెద్ద ఎత్తున పూజలు పునస్కారాలతోపాటు ఉపవాసమూ చేస్తుంది. తను చేసే టీచరమ్మ ఉద్యోగానికి వెళ్ళి వచ్చాక, పిల్లల గోలతోపాటు ఉపవాసం వల్ల నీరసించి తిక్కతిక్కగా వున్న కోపాన్ని పిల్లలమీద చూయిస్తుంది.

అక్కడికి ఆర్నెల్లక్రితం ఎలాగూ అడిగేవాడు లేడన్న ధీమాతో తనే కదా ఎచ్ఎమ్‌నన్న గర్వంతో నాలుగు వందలిచ్చి తన స్థానంలో ఓ బీదపిల్లను అపాయింట్ చేసుకుంది.

ఏదో గతిలేనివాళ్ళకు సాయపడుతున్నాను. అంతా బాబా దయ అనుకుంది కాఇన ఆ విషయం పైకి పొక్కి పై అధికారులు గుట్టు చప్పుడు కాకుండా రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నాక, మొగుడి ధనబలం, అధికార బలంతో ఆ గొడవనుండి బయటపడేసరికి అటు వేలకు వేలూ లంచమివ్వాల్సి వచ్చింది. ఇటు మొగుడు వాళ్ళడిగినవన్నీ చెయ్యాకా తప్పక చావు తప్పి కన్ను లొట్టపోయిన చందమైంది.

అందుకే ఎప్పుడైనా అత్యవసరం అనుకుంటే మొత్తానికి స్కూలే మానేసి పిల్లలకు అనధికారిక సెలవు ప్రకటిస్తుందికాని మరిక అంత పెద్ద రిస్క్ తీసుకోదలచుకోలేదు.

అసలే ఉపవాసం స్కూల్లో పిల్లకోతులకు ఒక్కటీ వచ్చి చావదు... అలాగని వాళ్ళను తిట్టేందుకూ లేదు. కొట్టేందుకూ లేదు. చదివి చచ్చినా లేకున్నా కనీసం వాళ్ళను రోజంతా భరించి చావాలి. దిక్కుమాలిన చావు.

అసలు టీచింగ్ అంటేనే ముందునించీ పెద్ద అయిష్టం. కాని ఎంత ప్రయత్నించిన ఏ ఉద్యోగమైనా దొరికిచస్తేగా? ఇది కూడా వరసగా నలుగురాడపిల్లలు

## అశ్రునివాళి

**తె**నుగు భాషాక్షరాల నేరి
పర్చి మార్చి తీర్చి కూర్చి పేర్చి
సామితీ వనాన వివిధ రంగుల
చిత్ర విచిత్ర విరులు పూయించి
ఒత్తుగ గమ్ముత్తుగ మత్తైన మాలలల్లి
చిత్ర జగత్తు నలంకరించి
సాహితీ సౌరభాలు విరజిమ్మి
రాగాలం కారాలలరించి, లాలించి
మైమరిపించు మరులు కురిపించి
జీవితానికే లాలిపాట పాడించి
జనపథ జానపదాల్పలికించి
సంస్కృతి వలువల విలువలుపెంచి
మానవత్వం ఒలికించి వంచి పంచిన
ఓ సాహిత్య 'గీత' వనాధికారీ!

నిజాయితీకి నిలువుటద్దమై
నీతికి నిలయ నిబద్ధ కొలబద్దై
నిరంతర నిశ్చల నిచ్చలకై
భాషా పరిరక్షణకు ధీటైన మేటివై
ప్రళయ ప్రభంజన విభ్రమమున
పయోధర పయ్యెద కూటున చేరి
కనుమరుగై కాలునాశ్రయించి
కనుతెరవని సుఖనిద్రకై తరలిన
సుందరమూర్తీ! రామమూర్తీ!!
'గీత' రచనా క్షేత్ర జగాన
మీకు సాటేరీ! ధీటేరీ! వేటూరీ!
ఆచార్యా! అందుకో ఈ అజ్ఞుడి
ఆరాధనా దుఃఖాశ్రునివాళి.

సింగార సుబ్బారాయుడు



**ఆరాధన 15వ వార్షికోత్సవాల సందర్భంగా రచయిత జయంపు క్రిష్ణను సత్కరించిన మేయర్ కార్తీక రెడ్డి, సినీనటి కవిత తదితరులు.**

పుట్టేసరికి తండ్రి వాళ్ళ కాళ్ళు వీళ్ళకాళ్ళు పట్టుకుని మరీ చివరికి ఏజ్ బార్ అయిపోయే సమయంలో ఇప్పించాడు.

సెలవులూ జీతం రాళ్ళూ బాగానే వున్నాయి కాని రోజు వేళకు వెళ్ళాలంటేనే చచ్చే చావుగా వుంది.

ఎంత దాచుకున్నా సీత పెదవులమీద నవ్వు శంకరి చూపు దాటిపోలేదు.

"అదొక్కటే వచ్చు పిచ్చి మొహంలా నవ్వడం... ఏది చెప్పినా..."

"నువ్వంతకంటే ఏమంటావులే. ఎప్పుడయినా ఏదైనా మాకోసం చేస్తే గదా... పక్కవాళ్ళని చూడు..."

పిల్లమాటలకు ఉక్రోషం వచ్చి

"ఏంటే, ఏంటి నీ గోల నేనూ వెయ్యి అనగలను... నువ్వు చూడు నీతోటి పిల్లల్ను ఎంతబాగా చదివి ఫ్రీ సీట్‌లు తెచ్చుకున్నారో..."

"..."

అంతే సీత పెద్దపెట్టున ఏడుస్తూ గదిలోకి వెళ్ళి తలుపులు బిడాయించుకుంది. ఇహ నాల్రోజులపాటు తియ్యదు. తండ్రి కూడా ఊళ్ళో లేడాయె... గొణుక్కుంటూ పూజ ముగించింది శంకరి. శుభ్రంగా తప్పుల్లేకుండా మాతృభాషకూడా చదవడం రాదు శంకరికి.

ఆ తప్పుల తడకల పూజాస్తోత్రాలకే భగవంతుడు సంపదలిస్తే మరిక రోజూ స్వచ్ఛంగా మూడు పూటలా గుళ్ళో పూజలు చేసే పూజారులకెన్ని వరాలివ్వాలి ఆ దేవదేవుడు. అందుకే మనం సామెతను కాస్త మార్చుకోవాలి. ప్రేమ గుడ్డిదీ మూగదీ అన్నారు కాని భగవంతుడి ప్రేమ ఆ రెంటితోపాటు చెవిటిది కూడా.

❖ ❖ ❖

ఓ పక్క తల్లి అపశ్రుతుల స్తోత్రాలు వినిపిస్తున్నా సీత మాత్రం ఏడుపు ఆపి మిగిలివున్న గోళ్ళను టకటకా కొరికేస్తోంది. అసలు అలా కొరికి కొరికే గోళ్ళన్నవి పిసరంతకూడా పెరగట్లేదు అయినా కోపం వచ్చినప్పుడల్లా ఆటోమాటిక్‌గా వేళ్ళు నోట్లోకి వెళ్ళిపోతాయి.

అసలు ఎవరో ఒకరిని పెళ్ళిచేసుకుని వెళ్ళిపోతేగాని తల్లి తిక్కకుదరదు. ఎవర్ని చేసుకోవాలి? చిన్నత్త కొడుకు చూడ్డానికి బాగానే వుంటాడు. కాని తల్లికే వాళ్ళంటే అస్సలు గిట్టదు.

వీరేశ్ చదువులో అంత చురుకుకాదు అయితేనేం? తనేమంత పెద్ద తెలివైనదా? గంతకు తగ్గబొంత! బాగానే వుంటుంది. కాని వాడు ఎవరినో ప్రేమిస్తున్నాడని చెప్పుకుంటారు, నిజమో అబద్ధమో కాని... పోనీ ఓసారి ప్రయత్నిస్తే... అమ్మో ఇప్పుడు తలుపు తీస్తే ఇంకేమైనా వుందా? రేపు అమ్మ స్కూల్‌కి వెళ్ళగానే.

తెల్లారి తల్లి స్కూల్‌కి వెళ్ళేవరకూ అరచి గీపెట్టినా తలుపు తియ్యలేదు సీత. ఉదయం తల్లి వెళ్తూ వెళ్తూ తలుపు దగ్గర ఆగి "నువ్విలా సతాయించడం ఏం బాగాలేదు. లేచి స్నానం చేసి అన్నంతిను" అంటూ బ్రతిమాలింది.

అప్పటికే కోపం తగ్గడంతోపాటు ఆకలి కూడా వేస్తూండటంతో లేచి తలుపు తీసుకుని బయటకు

వచ్చింది.

టైమ్ అవడంతో తల్లికి ఎక్కువ మాట్లాడే అవకాశం లేదని తెలుసు.

స్నానం చేసి తీరిగ్గా ముస్తాబై నెయిల్ పాలిష్ వేసుకోబేయేముందు గుర్తొచ్చింది.

మాట్లాడదామని ఫోన్ ఎత్తింది.

దిస్ ఫెసిలిటీ ఈజ్ నాట్ అవైలెబుల్... పూర్తిగా వినకుండానే ఫోన్ విసిరికొట్టింది.

తల్లి అనుమానం తెలిసినదే ఎవరికీ ఫోన్ చెయ్యకూడదు... ఎలా? ఇప్పుడెలా మరి?

## మినీ కవితలు

### గడప

ప్రపంచానికి
కుటుంబానికి
వారధి

### కోడిపుంజు

మనిషిని
మేల్కొలపడానికి
ప్రకృతి ఇచ్చిన
అలారం

### బడి

అక్షరాలు నేర్పే
ఆలయం
విద్యా కుసుమాలకు
నిలయం

### సైకిల్

పేదవాడి
జీవన పోరాటంలో
పెట్రోల్ అవసరంలేని
తోడుండే నేస్తం!

### ఊయల

నడక నేర్వని
చిన్నిపాపల
కదిలే రాజతల్పం

### రైలుబండి

కలవని పట్టాలపై
అనుబంధాలను కలిపే
ప్రయాణికుల బండి

### ప్రణయం

భార్యాభర్తల
సమాగమం
ఓటమి ఎరుగని
వీరుల యుద్ధం

### 'వా'నరులు

మనుషులే
మీ వారసులు
కొందరిలో
మీ జాడలు
ఉన్నాయి నేడు!

కోటి ఉపాయాలకు కోటిన్నొక్క మార్గాంతరాలు.

కింద రెంట్‌కిచ్చిన వాళ్ళింటికి వెళ్ళి అక్కడ్నించి ఫోన్ చెయ్యాలి వెంటనే లేచి చెప్పులు వేసుకుని బయల్దేరింది. వెళ్ళగానే అడగలేదుగా... ఓ అరగంటపాటు వాళ్ళతో అక్కర్లేని సుత్తంతా మాట్లాడుతున్నా మనసు మాత్రం ఫోన్ చుట్టూనే తిరుగుతోంది.

చివరకు ఆ పిల్ల ఒక్కత్తీ వున్నప్పుడు ధైర్యంచేసి అడిగింది ''ఒక్క ఫోన్ చేసుకోనా?''

''ఓ దానికేం చేసుకో'' అర్థం చేసుకున్నట్టుగా ఆ పిల్ల లేచి లోపలకు వెళ్ళింది.

తడబడుతూనే అత్త ఇంటి నంబర్ డయల్ చేసింది సీత.

అదృష్టం బాగానే వుంది వీరేశ్ ఫోన్ ఎత్తాడు.

''వీరేశ్ ఒక్కసారి ఇంటికిరా. నీతో మాట్లాడాలి''

''చెప్పరాదా సీతా, ఇంటిదాకా రావాలా?''

''ఉహు ఇంటికి రా'' ఫోన్ పెట్టేసి వచ్చిన పని అయిపోవడంతో థ్యాంక్స్ చెప్పి లేచి వచ్చేసింది.

❖ ❖ ❖

పది నిమిషాలకల్లా ఇంట్లో వున్నాడు వీరేశ్.

''చెప్పు సీతా, ఏమిటి సంగతి...'' చిన్నప్పటి నుండి వింటున్నదే అయినా అతని స్వరంలో ఓ విధమైన లాలన, మెత్తదనం.

పెద్ద రంగు లేకపోయినా చూడటానికి బాగానే వుంటాడు. ఏం బిజినెస్‌లు చేస్తారో ఏం తిప్పలు పడతారో కాని ఒక్కరోజూ ఇదిలేదు అని అనుకోగా వినలేదు. దర్జాగా ఖర్చుపెడతారు. విలాసాగ్గా బ్రతుకుతారు. జీవితంలో అంతకన్నా ఏంకావాలి?

''వీరేశ్ ఒక్కమాట అడగనా... ఏం అనుకోవుగా?''

''చెప్పు సీతా... నువ్వు పుట్టినప్పటి నుండీ చూస్తున్నాను నా దగ్గర మొహమాటమెందుకు?''

''వీరేశ్ నన్ను పెళ్ళి చేసుకుంటావా?''

''సీతా... ఏంటి నువ్వడిగినది? మతికాని పోలేదు కదా! ఒళ్ళు తెలిసే మాట్లాడుతున్నావా?''

''లేదు బావా. చిన్నప్పటి నుండి నువ్వంటే నాకు ఎంతో ఇష్టం. కాని నీకు తెలుసుగా మా మమ్మీ మమ్మల్ని ఎన్ని కట్టుబాట్లలో పెంచిందో... నాకు ఈ పరిసరాల నుండి పారిపోవాలనుంది నన్ను పెళ్ళి చేసుకుంటావా?''

''సీతా, మీ అమ్మ దృష్టిలో మాకు అస్సలు విలువే లేదు. మమ్మల్ని ఈగలుగానో, దోమలుగానో చూస్తుంది. మీ నాన్న పెద్ద ఉద్యోగస్తుడని మేం కంటికి ఆనం. అందుకే వరసైన వాళ్ళయినా మీమీద మేం ఆశలు పెంచుకోలేదు. అది జరిగేపని కాదులే''

''లేదు బావా... నువ్వు సరేనంటే చాలు నేను ఉన్న

## పసిపాప

బోసినవ్వులు
ఒలికిస్తూ
అమ్మ ఒడిని
గుడిగా మలుచుకొనే
చిన్ని దేవత

## బస్సు

పల్లెకు వెలుగునిస్తూ
బడుగుజీవులను
గమ్యాలకు చేర్చేది

## సెల్‌ఫోన్

ఎదుటలేని
వాడితో
మాటల మూటలను
అందుకుంటూ, పంపించే
చిన్నియంత్రం

## పుష్పం

ప్రకృతిలో
వికసించి
పరమాత్ముని సన్నిధిని
పడతి కొప్పున చేరేది

ఎ.బాబురావు

పళంగా నీతో వచ్చేస్తాను...''

''ఈమధ్య సినిమాలు ఎక్కువగా చూస్తున్నట్టు న్నావు... అన్నీ పిచ్చి పిచ్చి ఆలోచనలే వస్తున్నాయ్ని నీకు... అయినా నీకు తెలిసేవుండాలి నేను డాలీ ఎప్పుడో కమిటయిపోయాం... పెళ్ళంటూ జరిగితే డాలీతోనే...''

''బావా.... మరోసారి ఆలోచించు...''

''మీ అమ్మ వచ్చేస్తే ఇంకేమయినా వుందా నేనే నీకు సైట్ కొడుతున్నా అనుకుంటుంది... ఏంతోచకపోతే టీవీ చూడు, లేదూ ఏవైనా పుస్తకాలు చదువుకో... వస్తా...'' వీరేశ్ బయటకు వెళ్ళాడు.

సీతా చాలాసేపు అలాగే కూర్చుండిపోయింది. ఎంతవరకంటే తల్లివచ్చినది కూడా గమనించనంతగా.

అయితే వారం తిరక్కుండా సంబంధం వెతికి సెటిల్ చేసి నిశ్చితార్థం పెట్టుకున్నాక గాని సీతకు అర్థం కాలేదు ఆరోజు శంకరి మన మాటలు విందని.

ఈ చూసిన సంబంధం పెద్ద గొప్పగా ఏం లేదు. పిల్లాడు అచ్చు పల్లెటూరి రకం. అప్పచెల్లెళ్ళు పెద్దగా చదువుకోలేదు. ఇతనే చివరివాడు ఏదో ఉద్యోగం చేస్తున్నాడు.

ఎలాంటి వాతావరణం నించి ఎలాంటి చోటికి వెళ్తోంది. సిటీలో పుట్టి పెరిగి... పిల్లాడు చదువుకుంటే మాత్రం రేపు తన వాళ్ళంతా...

తెల్లారితే నిశ్చితార్థం... సందు చూసుకుని వీరేశ్ని ఒంటిగా కలిసింది.

మళ్ళీ అదే అభ్యర్థన.

''సీతా ఎక్కువ తక్కువ ఆలోచించకు... చక్కటి సంబంధం కళ్ళుమూసుకుని చేసుకో...''

''అంతేనా... బావా...''

''అంతే...''

''నువ్వు చెప్తున్నావని చేసుకుంటున్నా...''

❖ ❖ ❖

ఎప్పటిమాట. పెళ్ళి తొమ్మిదేళ్ళయిపోయింది.

నిజమే అన్ని రకాలా తండ్రి ఆదుకుంటున్నాడు. అల్లుడి చదువు తక్కువనిపించి మూడేళ్ళపాటు పై చదువులకు అన్ని ఖర్చులూ భరిస్తూ ఇద్దరినీ అమెరికా పంపాడు.

కావాలనడం ఆలస్యం కొండమీద కోతినైనా తెచ్చి స్తాడు. తమకే కాదు నలుగురాడపిల్లలకీ...

అల్లుళ్ళూ అదృష్టవంతులు... బాధ్యతగా అన్నీ అమర్చే మామగారు... తడుముకోనక్కరలేని సాభాగ్యం...

కాని మనసునిండా లోటే... ప్రతివాళ్ళూ గుచ్చి గుచ్చి చూస్తున్న ఫీలింగే... నిజమే బట్టలు విప్పి నగ్నంగా నిలబడాలా మన మేంటో తెలియాలంటే...

వచ్చిన ఆదాయంలో ఒద్దికగా పెరిగి పెద్దయిన వాళ్ళకున్నంత స్వచ్ఛత తమకెక్కడిది?

ఇప్పుడు కొట్టుకుపోయేంత సంపాదించినా నాన్న పట్టుమని పదిమెతుకులు తినలేని రోగిష్టి... అమ్మ సరే సరి... తన అహంకారంకి ప్రతిగా ఏం మిగిలింది?

అన్నీ రోగాలే నెలకి పదిరోజులు ఆసుపత్రిలో వుండాలిసిందే... రోగాలు కూడా పూజలకు ఫలితంగా బాబాగారే ఇచ్చారని చెబ్దామనిపిస్తుంది.

''ఎక్కడ ఏ ప్రేమ సామ్రాజ్యంలో విహరిస్తున్నావు. పిల్లది మంచం అంచుకు దొర్లినా ఒళ్ళే తెలియటం లేదు...'' అతని మాటల్లో ఎంత కసి.

అదే అమ్మానాన్న ముందు ఎంత తియ్యగా ఎక్కడ కందిపోతానోఅన్నంత అపురూపంగా చూసుకుంటు న్నట్టు నటిస్తాడు. నిజం తను చెప్పినా వాళ్ళు నమ్మ నంతగా. కళ్ళు తుడుచుకుందామన్నా కన్నీళ్ళూ ఇంకి పోయి చాలాకాలమైంది.

అదీ భగవంతుడిచ్చిన వరమేనేమో... ■

## భావలహరి

ఆహారం, అనురాగం
జీవులకు అవసరం!
ఇంటి బాధ
పంటి బాధ లేనిదెవరికి?
వర్షం ఆగింది
తారు రోడ్డు కొలనుల సమూహమైంది!
ప్రతిభ, పరిమళం అణచితే, దాచితే
నీట తొక్కి వదిలిన, నేలకేసి కొట్టిన
బంతే!
పన్నుపోటు, వెన్నుపోటు
భరించక తప్పదు మరి!
చీకట్లో దేవులాట,
జీవితం!
అనంత వెలుగుకోసం ఆరాటం,
మోక్షం!

డా॥ కేతు బుచ్చిరెడ్డి